

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 22 మార్చి 2025 4 పేజీలు


## చెరుకు పంట వైపు

# రైతులు మొగ్గు చూపాలి

### - పంటలను కాపాడుకోవాలి

### - మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**సూర్య రెంజల్**

రాబోయే రోజుల్లో రైతులు చెరుకు పంట వైపు మొగ్గు చూపాలని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో రైతులు చెరుకు పంట వైపు మొగ్గు చూపినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకై ఎంతో దోహదాపడుతుందన్నారు. మండలం, నియోజకవర్గంలోని రైతులకు, నాయకులను కూడా గత 15 రోజుల కిందట మహారాష్ట్రలోని చెరుకు పంటపై అవగాహన కార్యక్రమానికి పంపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏన ముల రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుం ద న్నారు. ప్రతిపక్షం నాయకులు రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువం టి నిధులు లేకుండా చేసినప్పటికీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేని అన్నారు. మంజూరైన 24 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, తాహసిల్దార్(మిగతా 2లో)



## ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా

# ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలి

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తొ కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గం లో త్రాగునీటి సమస్య పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చేయాలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఏరియాలో అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా సంఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్ట ణంలో 33/11 కే.వి. అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ నిర్మాణానికి (మిగతా 2లో)



## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని

# తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవగా, తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు(మిగతా 2లో)



## పదో తరగతి పరీక్షలు ప్రారంభం

# మొదటి రోజు పరీక్ష ప్రశాంతం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శుక్రవారం నుండి ప్రారంభం అయిన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజున ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. మాల్ ప్రాక్టీస్ జరుగకుండా ముందస్తు(మిగతా 2లో)

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు

# రాజకీయ పార్టీల సలహాలు సూచనలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా, ఎన్రోల్మెంట్, మార్పులు చేర్పులు, తొలగింపుల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 1, 2024 నుండి ఇప్పటి వరకు జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి మూడు శాసన సభ నియోజక వర్గాలలో ఫారం 6, 6%ఖ%,7,8 లు కలిపి 58,501 ఫారాలు అందగా వాటిని పరిశీలించి పలు కారణాల వలన 6310 ఫారాలు తిరస్కరించడం జరిగిందని , 51,969 ఫారాలు ఆమోదించడం, మిగతా 222 ఫారాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇందులో జుక్కల్ నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 15611, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో 16,510, కామారెడ్డి నియోజక వర్గంలోని 266 పోలింగ్ కేంద్రాల్లో 26,304 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా ఈఆర్ఒ లు వారి పరిధిలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఓటరు జాబితా లపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలిపారు. పార్టీల ప్రతినిధులు వారి పార్టీ తరపున బూత్ స్థాయి ఏజంట్ల ను నియమించాలని కోరారు. ఆయా బూత్ లలో జరిగే విషయాలు బూత్ (మిగతా 2లో)



# హ్యాపీనెస్‌డేను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి

## - ఐ డి జె ఎన్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్

**సూర్య నిజాంబాద్ జిల్లా ప్రతినిధి :02**
ప్రపంచ మానవ అభివృద్ధిలో భాగంగా సరికొత్తగా నిర్వచించి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం మార్చి 20న ఇంటర్నెషనల్ డే ను నిర్వహించాలని నిర్ణయించిందని ఇంటర్నెషనల్ దళిత జర్నలిస్ట్ నెట్ వర్క్ (ఐ డి జె ఎన్) తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్ అన్నారు. మార్చి 20న భూటాన్ దేశ రాజధాని తింపులో ఇంటర్నెషనల్ హ్యాపీ నెస్ డే అంతర్జాతీయ సదస్సును హాజరు అయిన సంజీవ్ మాట్లాడుతూ ఈ తరహా సదస్సు లను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సదస్సు లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు లో ఐ డి జె ఎన్ రాష్ట్ర కమిటీ నుంచి ప్రతినిధి గా ఈ సదస్సు కు హాజరు అయ్యారు. అసోసియేషన్ ఆఫ్ బుద్దిస్ట్ టూరిస్ట్ ఆపరేటర్స్ (ఏ బి టి ఓ), బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఐ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులు గా యుజిసి మాజీ ఛైర్మన్, పద్మశ్రీ ఎస్ కె తోరట్, ఏ బి టి ఓ అంతర్జాతీయ అధ్యక్షులు మల్లెపల్లి లక్ష్మయ్య, భూటాన్ పార్లమెంటు ఎన్ ఆర్ సి విద్య సంస్థల అధ్యక్షులు ఖుంజాగ్ ధృక్ప, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ రిక్కా లింబాద్రి, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు చంద్రబోధి పాటిల్ లు ప్రసంగించారు. ప్రపంచ మానవ అభివృద్ధిని సరికొత్తగా నిర్వచించిన ఐక్యరాజ్య సమితిని ఒప్పించి, ప్రతి సంవత్సరం మార్చి 20వ తేదీన ప్రపంచ హ్యాపీ నెస్ డే ను జరుపుకునే విధంగా కృషి చేసిన భూటాన్ ప్రభుత్వానికి ప్రత్యేకించి అక్కడి ప్రజలకు దక్కుతాయని వక్తలు వ్యాఖ్యానించారు. ప్రాశ్చత్య దేశాలు మానవ అభివృద్ధి కి అనుసరించిన ఆర్థిక విధానాలకు భూటాన్ ప్రతిపాదించిన హ్యాపీనెస్ ఇండెక్స్ భిన్నమైనదని అన్నారు. ఇప్పటి దేశాల ఆదాయాలు మాత్రమే మానవ అభివృద్ధిలో ప్రధాన భాగంగా ఉన్నాయని, కానీ భూటాన్ చెప్పిన హ్యాపీనెస్ ఇండెక్స్ మానవ అభివృద్ధి పర్యవాలను పరిశీలించాలని సూచించదని అభిప్రాయ పడ్డారు. 8 లక్షల జనాభా కలిగిన భూటాన్ దేశం 8 వందల కోట్ల జనాభా కలిగిన ప్రపంచం మానవళికి సంతోషంగా జీవించడం ఎలాగో మార్గదర్శనం చేసిందని కొనియాడారు. బుద్దిస్ట్ పర్యాటక రంగ అభివృద్ధికి, బుద్ధిజం వ్యాప్తికి బుద్దిస్ట్ దేశాలు, సంఘాలతో సమన్వయం చేస్తూ కలిసి కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరం సంతోషంగా ఉండేందుకు కృషి చేయాలని, తమ ప్రాంతంలో తప్పకుండా ఈ హ్యాపీ నెస్ డే సదస్సు లు నిర్వహించాలని సూచించారు. ప్రపంచంలో మొదటి సారి భూటాన్ లో సదస్సు నిర్వహించుకునే అవకాశం కల్పించిన భూటాన్ రాజుకి, ఇక్కడి సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు.




## ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, త్రాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, అవసరమేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, రంజాన్ పండుగ నేపథ్యంలో రోజుకు రెండుసార్లు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 33/11 కే.వి. సబ్ స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరుకు పంట వైపు రైతులు మొగ్గు చూపాలి

**(మొదటి పేజీ తరువాయి)**

శ్రావణ్ కుమార్, ఎంపీపీ రఫీహైమద్, కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు సాయ రెడ్డి, మాజీ సర్పంచులు జావిద్, రమేష్ కుమార్, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్, డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కాగా, జిల్లాలో 22,774 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని, 59 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత ఉన్నారు.



## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎల్లారెడ్డి డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శు క్రవారం పరీక్షా కేంద్రాలను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సందర్శించి, విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిర్వహణను సమీక్షిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణాన్ని స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిష్పక్షపాతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు డీఎస్పీతో పాటు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర నాయక్ ,ఎస్సై బొజ్జ మహేష్, పోలీసు సిబ్బంది తో పర్యటించి పరీక్షా కేంద్రాల పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పూర్తి భద్రత కల్పించామని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, పరీక్షా హాలులో విద్యార్థులకు ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే అరెస్టులా...

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్ వాడ్ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తానని మహిళలకు నెలకు 2,500 రూపాయలు పెన్షన్ ఇస్తానని ప్రస్తుతం పెన్షన్ వస్తున్న వారికి డబ్బులు చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి మాట తప్పినందుకు ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా అక్రమ అరెస్టులను తప్పు పడుతున్నామని, వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర క్యాబినెట్ కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళనలు చేసి బాధితులందరినీ కదిలించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన పదవ తరగతి పరీక్షలు

**సూర్య రెంజల్**



మండలంలో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం 2024-25 సంవత్సరం గాను పదవ తరగతి పరీక్షలను మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో 446 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 443 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని, ముగ్గురు విద్యార్థులు గైరాజరైనట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

### - కేంద్రాలను తనిఖీ చేసిన ఏ ఎస్ పిలి

**సూర్య- ఐక్యనూర్**



పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలో నాలు గు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా,6 వందల 93 మంది విద్యార్థులకు గాను 689 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, నలుగురు విద్యార్థులు గైరాజరు అయినట్లు మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. వార్షిక పరీక్షల తొలిరోజు మండలంలోని పెద్దమల్లారెడ్డిలో పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా సమయాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ వెంట ఎస్సై ఆంజనేయులు, ఉపాధ్యాయులు ఉన్నారు

## మానవ అక్రమ రవాణా నియంత్రణకు దృష్టి సారించాలి

### - ఏపిడి మురళీకృష్ణ

**సూర్య,లింగంపేట్**



మానవ అక్రమ రవాణా సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతుందని అది జరగకుండా ప్రతి ఒక్కరు దృష్టి సారించి ఎదురుకోవాలని ఏపిడి మురళీకృష్ణ అన్నారు.ఆయన శు క్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ సంఘం అధ్యక్షులకు,వివోవోలకు మానవ అక్రమ రవాణా నిరోధకం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ నేరాల వలకు చిక్కకోకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలన్నారు. గ్రామాలలో మహిళ సభ్యులకు అక్రమ రవాణా ,లైంగిక అక్రమ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం సైబర్ నేరాలు,పోక్సు చట్టం,బిఎన్ఎస్ చట్టం నివారణ చర్యలు,చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు సులోచన,సిసి రాజిరెడ్డి,మేయర్,అంజయ్య, మన్సూర్,గ్రామ సంఘ అధ్యక్షులు, వివిఓలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రారంభం మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

**(మొదటి పేజీ తరువాయి)**

చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులకు గాను, 12,552 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 27 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల సలహాలు సూచనలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

స్థాయి ఏజెంట్లకు తెలియపరచడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ కే.వీణ, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఎన్నికల విభాగం సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక!!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందిస్తూ అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తూ పేద ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటూ దేశంలోనే మొట్టమొదటిసారి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకై అనేక రకాలుగా కృషి చేస్తున్నందుకు ఆకర్షితులై శుక్రవారంప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి నాయకత్వంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు



ఏబీవీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, పట్టణ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన సంజయ్, జిల్లా నాయకులు రాజు, కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు లు షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రగల్బాలు పలికి నిరుద్యోగులకు మొండి చేయి చూపించారన్నారు. మా ప్రభుత్వం రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు నియమించమని అన్నారు పేద ప్రజలకు విద్యార్థులకు అండగా నిలిచే ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు కాంగ్రెస్ విద్యార్థి నాయకులు పార్టీలో చేరటం సంతోష దాయకమని మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలని వారికి సూచించారు.

## పిడుగు పడి గేదెలు,మేకలు మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శుక్రవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో గేదెలు, మేకలు మృతి చెందిన సంఘటన లింగంపల్లి, పోతాయిపల్లి గ్రామాల్లో చోటుచేసు కుంది. గ్రామస్తులు చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి లింగంపల్లి ఊర చెరువులో సాయంత్రం పిడుగు పడి సాకలి సాయిలు కు చెందిన గేదె,గ్యాలం పోశవ్వ చెందిన ఒక గేదే మృతిచెందగా, పోతాయిపల్లి గ్రామంలో ఎర్రం రాజయ్యకు చెందిన మూడు గొర్రెలు పిడుగు పడి చనిపోయాయని తెలిపారు.లింగంపల్లి గ్రామంలో పిడుగు పడి చనిపోయిన గేదెలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ సంఘటన స్థలానికి వెళ్లి గేదెలు మృతి గల కారణాలు తెలుసుకొని పంచనమని నిర్వహించారు.



## అకాల వర్షానికి కూలిన పెంకుటిల్లు..

**సూర్య- నవీపేట్**



ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల గంధం సుజాత కు చెందిన పెంకుటిల్లు గురువారం రాత్రి కూలింది. పెంకుటిల్లు గోడతో పాటు పైకప్పు కూలడంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఇద్దరు చిన్న పిల్లలతో ఇంట్లో ఉన్న సుజాతకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 45 నుండి 55 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు సుజాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం మేరకు ఆర్ఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని కూలిన ఇల్లును పరిశీలించి పంచనామ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.

## మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలపై శిక్షణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘం అధ్యక్షులు, VOAs కు మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై శిక్షణ ఇచ్చారు. మహిళలు, యువత, పిల్లలపై మోసాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు, అంగన్వాడి, ఆశ వర్కర్లు, ఏపీఎం సాయిల్, సీసీలు శ్రీనివాస్, లతా, లక్ష్మి, రమేష్, స్వామి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలో గురువారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కేంద్రంలో 169 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 211 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం జరిగిన పదో తరగతి తెలుగు పరీక్షలలో 380 మంది విద్యార్థులకు గాను 380 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఒక్కరు కూడా గైర్హాజర్ కాలేదని భాస్కర్ రెడ్డి ఎంఈఓ తెలిపారు.

## పర్యాటకులకు ఉపయోగపరంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్

### -ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**



నాగన్న మెట్ల బావి ప్రాంతంలో నిర్మాణం చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం పర్యాటకులకు ఉపయోగకరంగా ఉంటుందని లింగంపేట ఎంపీడీవో నరేష్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న మెట్ల బావి ప్రాంతంలో మరుగు దొడ్ల నిర్మాణానికి మార్కౌట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. చారిత్రక కట్టడమైన ఐదంతస్తుల మెట్ల బావి ప్రాంతంలో 70 శాతం స్వచ్ఛభారత్ నిధులు,30 శాతం గ్రామపంచాయతీ నిధులతో కమ్యూనిటీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ మలహరి, ఏపీవో నరేందర్,ఈసి ముస్త్యాల పెద్ద రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్,గణేష్,సిబ్బంది ఉన్నారు.

## చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ కమిటీ ఏర్పాటు

**సూర్య,కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి చుక్కాపూర్ ఆలయ కమిటీ నియామకం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి చేతుల మీదుగా నియామకపుత్రాన్ని అందుకున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి.కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి. గట్టగోని రామ గౌడ్. కొత్త కాపు రాజారెడ్డి. పాత లక్ష్మీరాజ్యం. ఎర్రబోయిన దేవయ్య. కందాడి బాల్ రెడ్డి. కర్రోల్లశంకర్ గౌడ్.ఐలేని వెంకట రాజేశ్వర్ రావు.నల్ల అంజయ్య. చింత రాకేష్ కుమార్ చింతల నర్సింలు నియామకమయ్యారు. ఆలయ కమిటీ పాలకవర్గాన్ని నియమించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ మమ్మద్ అలీ షబ్బీర్ గారికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## కిసాన్ నగర్ జామా మసీద్ లో ఇఫ్తార్ విందు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలోని జామా మసీదులో విద్యుత్ శాఖ లైన్మెన్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## త్రాగునీటికి సమస్యలు తలెత్తకుండా చూడాలి ఎంపీవో మలహరి

**సూర్య,లింగంపేట్**



మండలంలోని వివిధ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీవో మలహరి సూచించారు.ఆయన శుక్రవారం ఐలాపూర్, లింగంపేట్ గ్రామాలను సందర్శించి నర్సరీ,కంపోస్ట్ షెడ్ లను పరిశీలించారు.నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని నిర్వాహకులకు సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్యం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలన్నారు.వీరి వెంట పంచాయతీ ఈవో శ్రవణ్ కుమార్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## చలివేంద్రాని ప్రారంభించిన ఎస్సై.

**సూర్య రాజంపేట (మాచారెడ్డి)**

మాచారెడ్డి x రోడ్డు లో మహమ్మద్ ఖాసింఖాన్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ చేతుల మీదుగా ప్రారంభిం చడం జరిగింది. ఈ చలివేంద్రం గత కొన్ని సంవత్సరా లుగా ప్రజలకు ఎండాకాలంలో త్రాగునీరు సమస్య లేకుండా ఈ చలివేంద్రాన్ని పెట్టడం జరుగుతుంది. ఈ చలివేంద్రాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలీ ఖాన్ రఫ్ ఖాన్ ,బాబా ఖాన్ , మహబూబ్ ఖాన్, అశ్రాఫ్ ఖాన్ , ఖలీల్, అబ్దుల్లా అభిషేక్. వంశీ. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఏ ఎస్ పి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఆరోగ్య ఉపకేంద్ర పరిసర ప్రాంతాన్ని అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును ఎస్సై ఆంజనేయులు వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులు జరిగే సమయంలో నిబంధనలు పాటించకుండా, కనీసం విద్యుత్ అధికారులకు తెలుపకుండా పనులు చేపట్టడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతాయని, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ప్రమాదం సంభవించిందని చెప్పారు. అడిషనల్ ఎస్పీ వెంట మండల పోలీసులతోపాటు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వరకవి సిద్ధప్ప ఆరాధన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ గోల్కొండ కవిగా పేరుగాంచిన వరకవి సిద్ధప్ప ఆరాధన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిద్ధప్ప కుటుంబ సభ్యులు అనంతవరపు గంగాధర్, అనంతవరపు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు సిద్ధప్ప చిత్రపటాన్ని భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా మల్లుపేట మల్లయ్య, కమిటీ సభ్యులుగా దశరథం, వెంకట్, లక్ష్మణ్, భూమయ్య, సురేష్ తదితర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

## ఏతిక్స్ మరియు డిసిప్లేన్ అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా కమిటీ చైర్మన్ గా ఈగ సంజీవరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ గా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయినా ఈగ సంజీవరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఒక్క ప్రకటన లో తెలిపారు. ఈగ సంజీవరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్యా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, భూమారెడ్డి,ఉపాధ్యక్షులు భక్త వత్సలాము, ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంత్ రావ్, రాజగౌడ్, అబ్దుల్ ఒమార్ మరియు మనోజ్ కుమార్, సురేష్, రమేష్, అబ్బన్న, జావీద్,పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.